
చిన్నారిరాధని 'రాధా' అని పిలిస్తే పలక
'బంగారు రాధా' అని గాని 'బంగారు బొమ్మా
అని గాని పిలవాలి.

కమలమ్మ తన అయిదేళ్ళ కూతురురాధని వడి
కూర్చోబెట్టుకుని ముద్దాడుతూ 'ఈబంగారం ఖరీదెంత?'
అనేది.

రాధ పెదవులు అందంగా విచ్చుకునేవి. 'ఎంత?' అనేది. '
రాధ చిరునవ్వంత' అనేది కమలమ్మ.



# మహత్యాలవాన

కాశీనాధ & కాశీనాధ

పోటీలో రెండవ బహుమతి
రూ.1500 పొందిన కథ



రాధ నవ్వితే మొహంలో కొత్త అందం వచ్చేది. ఇదే ప్రశ్న, ఇదే
ధానం కమలమ్మ భర్త మాధవరావుగారికీ, అన్నయ్య మురళికి, అక్కయ్య
యనికీ, అలవాటయింది.

కొన్నాళ్ళయాక రాధే అడిగేసేసింది 'బంగారం ఖరీదెంత ?' అని. 'రాధ చిరునవ్వంత' అని సమాధానం చెప్పేవా . మాధవరావుగారి యింటితో పరిచయం ఉ వాళ్ళందరూ ఆ సంభాషణ ఎప్పుడో ఒకప్పు వింటారు. కేవలం ఒక చిన్న పిల్లని ముద్దు అన్న మాటలా ఉండదు. నిజం లాగే ఉంటు రాధ నవ్వు అలాంటిది,

రాధ పెరిగి పెద్దదయిన కొద్దీ ఆ నవ్వు ఇంకా అందంగా ఉండటం మొదలుపెట్టిం పదహారేళ్ళు వచ్చాక వయసుతో వచ్చే అందా తోడై ఆ నవ్వు మరీ మనోహరంగా తయ రయింది. హైస్కూల్లో పక్క బెంచీల్లో కూర్చున విద్యార్థులు అన్ని సబ్జక్టులలో ఫెయిలవటానికి త చిరునవ్వే కారణమని రాధకి తెలుసు.



రాధ కాలేజీలో చేరింది. 'రాధ-చిరునవ్వు' అనే సబ్జక్టుపై కొందరు రిసెర్చి చేశారు చదువు తీసుకుని కవిత్వం చెప్పబోయిన వాళ్ళకి మాత్రం రాధకి ముక్కున కోపం ఉందన్న విషయం గ్రహింపుకి వచ్చింది.

సహజంగానే కొందరు ఆడపిల్లలకి ఈర్ష్య కలిగినా అంతరాంతరాల్లోనయినా మెచ్చుకునే వారు. లీల మాత్రం స్వచ్ఛమయిన మనస్సుతో రాధతో మాట్లాడేది. ఈర్ష్య అనేది ఏ కోశానా కనబడేదికాదు. ఒక రకమైన ఆరాధన కూడా కనబడేది రాధ, లీల కలిసే తిరిగేవాళ్ళు. లీల కాలేజీ నుంచి ఇంటికి వచ్చినప్పుడు మాధవరావు గారింట్లో కాసేపు కూర్చుని వెళ్ళేది.

రాధ పెద్దదయినా చిన్నపిల్ల మనస్తత్వం పోలేదు. కోపం వచ్చినా పట్టలేదు. బాధ వచ్చినా పట్టలేదు. అవి తగ్గించడానికి ఒకటే మార్గం. రాధకి కోపం వచ్చిందని తెలియగానే 'బంగారం ఖరీదెంత ?' అనే వారు. అప్పుడు కొంచెం తమాయించుకునేది. 'రాధ చిరునవ్వంత' అనగానే కొంచెం ప్రసన్నత కనబడేది. ఆమె ముఖంలో దుఃఖం వచ్చినా ఇదే ప్రశ్న, ఇదే సమాధానం బాగా పనిచేసేవి.

* * *

ఆ రోజు రాధ పెళ్ళిచూపులు. కమలమ్మ హడావిడిగా ఉంది. బిస్కట్లు తెస్తానంటూ వెళ్ళిన భర్త ఇంకా రాలేదు. వక్కపొడి తమలపాకులు తెస్తానన్న మురళి కూడా ఇంకా రాలేదు ఈలోపల పెళ్ళివారు వస్తారేమోనని ఆవిడ భయం.

'మీరు కంగారు పడకండి. ఇప్పుడు టైము నాలుగు కూడా కాలేదు. వాళ్ళు వస్తానన్నది అయిదున్నరకి. పెళ్ళివాళ్లు ఎప్పుడూ కాస్త ఆలస్యంగానైనా వస్తారు కాని ముందుగా రారు' అంది లీల

రాధ మనసులో రకరకాల ఆలోచనలు-సంతోషం, భయం, థ్రిల్, అసహనం అన్నీ కలసిన స్థితి

పెళ్ళి కొడుకు బాగుంటాడని చెప్పాడు అన్నయ్య. అందే అర్థం ఏమిటో ? ఒడ్డూ, పొడుగూ, ఉండి ఆరోగ్యంగా ఉన్నాడనా ? సుకుమారంగా ఉన్నాడనా ? లేక దర్జాగా, ఠీవీగా ఉన్నాడనా ?

రాగానే తన కోసం తలుపుపక్కకి చూస్తాడా? లేక ఎలాగూ కాస్త సేపటిలో చూస్తాం గదా అని రిజర్వుడుగా ఉంటాడా ?

అన్నీ ప్రశ్నలు.

రాధ జడ విప్పి మళ్ళీ అల్లుకుంది. పాటి చూసింది అద్దంలో ఒకసారి చూసుకుంది.

గడవడానికి ఇంకేం చెయ్యాలో తోచలేదు. ఈ గండిన్నర గడవటానికి ఎన్ని గంటలు పడుతుందో?

ఎనిమిదేళ్ళ క్రితం జరిగిన అక్కయ్య పెళ్ళి చూపులు గుర్తుకు వచ్చాయి.

* * *

ఈరోజు రాధ ఉన్న అవస్థలోనే ఆరోజు కాత్యాయిని ఉంది.

మనసు నిండా భయం- పెళ్ళిచూపులు సఫలం అవుతాయో లేదోనని. స్నేహితురాళ్ళ అనుభవాల వల్ల ఆ భయం మరీ ఎక్కువగా ఉంది. ముఖ్యంగా వసంత అన్న మాటలు మనసులో తిరుగుతున్నాయి.

'అలంకారం చేసుకుని పెళ్ళి చూపుల్లో కూర్చోవటం మొదటిసారిగా బాగుంది. రెండవసారి కూడా బాగానే ఉంది. అయిదారుసార్లదాకా ఆశ మిగిలి ఉంది. ఆ తర్వాత, యాంత్రికంగా కూర్చోవటం- పెళ్ళిచూపులు అయాక వాళ్లు ఉత్తరం రాస్తాం అనటం- కట్నం చాలదని చెప్పలేక అమ్మాయి నచ్చలేదని, జాతకాలు కుదరలేదని వాళ్లు చెబితే విని నిర్లిప్తంగా ఊరుకోవడం. చాలా బాధగా అసంతృప్తిగా తయారవుతుంది నాకు జరిగిన పది పెళ్ళిచూపుల్లో తొమ్మిది కట్నం చాలక తప్పిపోయినవే. ఒకసారి మాత్రం పెళ్ళి కొడుకు నచ్చలేదని అన్నాను, చేసేసుకున్నా బాగుండేదని ఇప్పుడనిపిస్తోంది' అంది వసంత. మిగతా స్నేహితురాళ్ళ అనుభవాలు ఇంచుమించు అలాగే ఉన్నాయి.

తనకి అదే గతి పడుతుందా? సక్రమం[గా] జరుగుతుందా?

'నిజానికి పెళ్ళిచూపులు అంత ముఖ్యమైన[వి] కావు. ఇందులో జరిగేదేమీ లేదు. అసలు క[థ] అంతా ఆ తర్వాతే మొదలవుతుంది. అమ్మా[యి] నచ్చిందని రాస్తే మురిసిపోకు. నువ్వెలా[గా] నచ్చుతావు. "మిగతా విషయాలు" ఉంటా[యి] అవి సరిపోతేనే ఆడపిల్లకి ముక్తి' అంది వసంత.

అలా మనసు రెపరెపలాడుతూ ఉండగానే పెళ్ళి చూపులు జరిగిపోయాయి. పెళ్ళికొడుకు [...]న్నాడు పేరు శేఖర్. బ్యాంకులో ఉద్యోగం. [...]డుగానే ఉన్నాడు. తండ్రితో మ[...]యా మాట్లాడాడు తనని పలకరించ[...]మ

ప్రశ్నలు వెయ్యలేదు. అతని తల్లీ, తండ్రి, చెల్లెలు బాగానే మాట్లాడారు. పెళ్ళి చూపులు అయ్యాక 'తర్వాత ఉత్తరం రాస్తాం' అని వెళ్లారు.

వారం రోజుల తర్వాత అమ్మాయి నచ్చిందని రాశారు. ఒక మధ్యవర్తిని తోడుగా తీసుకెళ్ళి నాన్న వాళ్ళతో మాట్లాడారు.

కట్నం పన్నెండు వేలు. పైసా తగ్గదని అన్నారు. 'కావలిస్తే పెళ్ళి సింపుల్‌గా చేసుకోండి' అన్నారు.

మాధవరావుగారు ఉంటున్న ఇంటి పక్క వాటాలోనే నాలుగేళ్లు ఉండి వెళ్ళిన శ్రీకాంతరావు గారు పెళ్ళికొడుక్కి దగ్గర బంధువు అని తెలిసి ఆయన చేత చెప్పించారు మాధవరావుగారు. పదకొండు వేలకి తగ్గింది కట్నం.

పదకొండు వేలు ఇవ్వటానికి నిర్ణయించుకోవాలా, వద్దా అన్నదే ప్రశ్న.

మాధవరావుగారు రిటైరయి సంవత్సరం అయింది. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌లో కొంత ఖర్చుకాగా మిగిలినది పదహారువేలు. దాంతోనే ఇద్దరమ్మాయిల పెళ్ళిళ్ళూ చెయ్యాలని ఆయన సంకల్పం. కాని అంతా కాత్యాయిని పెళ్ళికే ఖర్చు అయిపోతే రాధ పెళ్ళికి ఇంకేం మిగులుతుంది? అని ఆలోచన వచ్చింది. కాని రాధకింకా పదేళ్ళేగదా. దాని పెళ్ళికి ఇంకా ఆరేళ్ళ టైముంది. అప్పుడు చూసుకోవచ్చు. మంచి సంబంధం వదులుకోకూడదు' అనుకున్నారు ఆయన.

పెళ్ళి సంబంధం ఖాయం చేసుకుని వచ్చారు.

ఆ రోజు ఇంట్లో చర్చలు ఘాటుగా జరిగాయి.

'అదికాదు నాన్నా, ఉన్న డబ్బంతా కాత్యాయిని పెళ్ళికి ఖర్చయిపోతే రాధ పెళ్ళికేం మిగులుతుంది?' అన్నాడు మురళి.

'దానికింకా పదేళ్ళే కదరా. ఇంకా ఆరేళ్ళ తర్వాతకదా దాని పెళ్ళి అప్పుడు చూద్దాం'

'ఏమిటి చూసేది? నువ్వు రిటైరయ్యావు. నాకు వచ్చేది ఏడొందలు నా జీతం, నీ పెన్షను ఇంటి ఖర్చులకే సరిపోతే దాని పెళ్ళి ఎలా చేస్తాం? ఆరేళ్ళ తర్వాత అయినా సమస్యే కదా?'

'ఎలాగో ఒకలాగ చేద్దాంలేరా. కుదిరిన మంచి సంబంధం కాదని ఎలా అంటాం? అంతగా కావాలంటే నేను ఓపిక చేసుకుని పైవు జాబ్ వర్క్ చేసి సంపాదిస్తాలేరా'

**అక్క పెళ్ళి అని సంతోషం ఉన్నా ఉత్సాహంగా ఉండలేకపోయింది రాధ. బావమీద కోపం పోలేదు. పెళ్ళి జరుగుతున్నంతసేపూ ముభావంగానే ఉంది. 'బావని పలకరించకూడదటే' అని కమలమ్మ అంది.**




ఓ రోజు బస్ రద్దీగా వుంది.

"ఎందుకింత రష్‌గా వుంది?" అడిగాడు హరి, గిరిని.

"నిన్నటినుండే కొంతమంది ఆడ కండెక్టర్లను నియమించారు. వాళ్ళున్నారేమోనని...." చెప్పాడు గిరి.

—భాగ్యా సుబ్రమణియన్ (హైదరాబాద్)

(పోటీ (బస్ కండక్టర్-పాసింజరు)లో సాధారణ ప్రచురణకు స్వీకరించిన జోకు)

'టైపు చేస్తే ఎంత వస్తుంది? వచ్చినా మనింట్లో అదెక్కడ మిగులుతుంది?' అన్నాడు మురళి విసురుగా.

మురళి విసురుగా మాట్లాడటానికి కారణం ఉంది. మాధవరావుగారు మామూలప్పుడు పొదుపు గురించి బాగానే మాట్లాడుతారుగాని డబ్బు దగ్గర ఉన్నప్పుడు ఒళ్ళు తెలియదు. అ[...] ఖర్చులూ అవసరమైన ఖర్చుల్లాగే కనబడతాయి. సుఖానికి తక్కువ కావడం ఆయనకి ఇష్టం ఉండదు. భారీగా చేస్తేగాని తృప్తిలేని మనిషి. అరటి పండు కొనమంటే అరటిగెల కొనుక్కువచ్చి 'నాలుగు రోజులపాటు ఇంట్లో అందరూ హాయిగా తినండి' అనే రకం మనిషి.

'అయినా బ్యాంకు ఉద్యోగం చేసుకునే వాడికి ఇంతంత కట్నాలు కావాలా? మన డబ్బు తీసుకుంటేగాని ఇల్లు గడవదా?' అంది రాధ కోపంగా.

'నీకెందుకే పెద్ద మాటలు? నీ చదువు నువ్వు చదువుకో' అని మందలించింది కమలమ్మ. అంత ఖచ్చితంగా పట్టుపట్టి డబ్బు వసూలు చేస్తున్నందుకు రాధకి కోపం. 'నేనయితే అసలు పెళ్ళి చేసుకునేదాన్నికాను' అనుకుంది.

కట్నం తగ్గే మార్గంలేదు. మంచి సంబంధం వదులుకోలేరు కాబట్టి పెళ్ళి జరిగిపోయింది. తక్కువ ఖర్చుతో పెళ్ళి చేద్దామనుకున్నారుగాని మాధవరావుగారి ఆధ్వర్యంలో ఎక్కువే ఖర్చు అయింది. పెళ్ళిలో ఏ తక్కువ చేసినా ఆయనకు మనసు ఒప్పేదికాదు. మొత్తానికి ఉన్నదంతా ఖర్చయినదాకా ఆయన ఊరుకోలేదు.

అక్క పెళ్ళి అని సంతోషం ఉన్నా ఉత్సాహంగా ఉండలేకపోయింది రాధ. బావ మీద కో[...]



**రాంగ్ !**

ఆగవలసిన స్టేజిలో ఆగకుండా బస్ పోతోంది.

"రైట్ రైట్..." అన్నాడు కండెక్టర్.

ఓ ప్రయాణీకుడు దిగడానికి లేచి నిలుచున్నాడు. బస్‌ని ఎలా ఆపాలో అర్థం కాలేదతనికి

వెంటనే "రాంగ్...రాంగ్..." అని గట్టిగా అరిచాడు.

—ఆర్. హనుమాన్ (కర్నూలు)

(పో॥ బస్ కండెక్టరు పాసింజరులో ఠాధాక ప్రచురణకు స్వీకరించిన జోకు.

పోలేదు. పెళ్ళి జరుగుతున్నంతసేపూ ముభావంగానే ఉంది. 'బావని పలకరించకూడదటే' అని కమలమ్మ అంది కూడా. రాధ పలకరించలేదు.

మొదటి పండగ అని సంక్రాంతికి శేఖరాన్ని పిలిచినప్పుడు రాధ పగలంతా ఇంట్లోలేదు. లీల ఇంటికి వెళ్ళి కూర్చుంది. రాత్రి భోజనం చేశాక నవల చదువుకుంటూ పడుకుంది. పొద్దున్నే మళ్ళీ లీల యింటికి వెళ్ళిపోయింది. శేఖరం వెళ్ళిపోయాకే మళ్ళీ ఇంట్లో కూర్చో గలిగింది.

మళ్ళీ దీపావళికి పిలుద్దామనిపించింది మాధవరావుగారికి. సర్‌ప్రయిజు చేద్దామని భార్యకికూడా చెప్పకుండా ఉత్తరం రాసి రాధ కిచ్చి పోస్టు చెయ్యమన్నాడు ఆయన. రాధ పోస్టు బాక్సు దాకా వెళ్ళి అక్కడే ఆ ఉత్తరాన్ని చింపేసింది.

పండగ ముందు రోజు రాత్రి అల్లుడు రాలేదని తండ్రి కలవరపడుతోంటే ఉత్తరం చించేసిన విషయం చెప్పింది రాధ. ఆయన బాధపడ్డా ..చితేక ఊరుకున్నాడు.

ఇన్ని సంవత్సరాల తర్వాత ఇప్పటికీ బావ ఎప్పుడైనా వస్తే ముభావంగానే ఉంటుంది రాధ.

'మీ చెల్లెలు నవ్వితే అందంగా ఉంటుందని అంటావు. నేను వచ్చినప్పుడు చూడటానికే పడటంలేదు. ఎప్పుడూ పుస్తకం పట్టుకొని ఉంటుంది' అన్నాడు శేఖర్.

కాత్యాయిని వెంటనే సమాధానం చెప్పలేదు. అసలు విషయం చెప్పి ఆయన్ని బాధ పెట్టడం ఇష్టంలేదు. 'దానికెప్పుడూ చదువు ధ్యాసే' అంది.

* * *

"పెళ్ళికొడుకు వస్తున్నాడు" అన్నాడు హడావిడిగా మురళి వచ్చి మాధవరావుగారు లేచి ఎదురు వెళ్ళారు.

రాధకి టెన్షన్ ఎక్కువయింది

ఒక్క క్షణంలో చూడబోతూకూడా ఊహించు ..వాలపిస్తోందేమిటి? అనుకుంది.

రిజల్టు రాబోతున్నట్లుగా ఉంది పరిస్థితి.

గుమ్మంలో అడుగుపెట్టిన వాళ్ళలో పెళ్ళి ..డుకుని చూసింది.

"చాలా బాగున్నాడు" అనుకుంది తృప్తిగా. ఆనాడు అక్కయ్య కూడా అలాగే ఆత్రంగా చూడటం గుర్తుంది. అప్పుడు అక్క పొందిన ఆనందంకన్నా ఇప్పుడు తను పొందినది ఎక్కువ. తనే అందమైన దానిని అనుకుంటే ..న గర్వం అణచేటంత అందంగా ఉన్నాడు.

పెళ్ళి చూపులు జరుగుతున్నంతసేపూ కంగంటున్నట్లు కూర్చుంది రాధ అతను రెండు మూడుసార్లు తనని పరీక్షగా చూడటం గుర్తుంది. తను నచ్చినట్లే ముఖంలో భావం కనిపించింది. తను నచ్చకుండా ఉండటమేమిటి అసలు ? ఆ ప్రశ్నే లేదు.

పెళ్ళి అయాక తను అతనికి ... నవ్వుతుంది. తన నవ్వు అతను చూడనేలేదు. ...క మురిసిపోతాడు. 'బంగారం ఖరీదెంత ?' అంటాడు. తను నవ్వుతుంది. 'ఎంత ?' అంటుంది. 'నా రాధ బుగ్గల నునుపంత' అంటాడు 'నా రాధ కళ్ళల్లో మెరుపంత' అంటాడు. 'నా రాధ పెదవుల ఎరుపంత' అంటాడు.

రాధ ఉక్కిరి బిక్కిరి అయిపోయింది.

వారం రోజులు అతని ఊహతోనే గడిచాయి.

ఆ తర్వాత వాళ్ళ దగ్గిరనుంచి ఉత్తరం వచ్చింది అమ్మాయి నచ్చింది. వచ్చి మాట్లాడమని.

నాన్న వెళ్ళి వచ్చాక తెలిసింది కట్నం పదహారు వేలు


మాధవరావుగారు డీలా పడిపోయారు. కమలమ్మ మనసు మనసులో లేదు.

రాధ అందం చూసి కట్నం లేకుండాగాని, తక్కువ కట్నానికి గాని ఒప్పుకుంటారని కమలమ్మ ఆశ. రాధకి పదో క్లాసు పూర్తయి కాలేజీలో చేరినప్పటినుంచీ మాధవరావుగారిని రాధ పెళ్ళి విషయం అడగటం ప్రారంభించింది.

మాధవరావుగారికి పెళ్ళి సంబంధాలు వెతికే ధైర్యం లేదు. మురళీ ఆఫ్వర్యంలో మిగిల్చిన సొమ్ము నాలుగువేలు మాత్రం ఉంది. అదే పెళ్ళి ఖర్చులకీ, కట్నానికీ సరిపోతుందని కమలమ్మ అనుకుంటోంది గాని ఆయన అనుకోవటంలేదు. 'అందాన్ని చూసి కట్నం తగ్గించటం చాలా అరుదు' అన్నారాయన.

అయితే ఆర్నెల్ల క్రితం ఒకరోజున రాధ పెళ్ళి చూపుల ప్రసక్తి తీసుకువచ్చాడు 'నాకు మా కంపెనీలో అన్ని రకాల లోన్‌లూ కలిపి పదివేలు వస్తాయి. అదికాక పైన అవసరం వస్తే ఇంకో అయిదారు వేలదాకా స్నేహితులు ఇస్తాం అన్నారు. ఇంక మనం రాధ పెళ్ళి ప్రయత్నాలు మొదలు పెట్టమ్మ' అన్నాడు. మురళి ప్రజ్ఞమీద నమ్మకం ఉంచి పెళ్ళి ప్రయత్నాలు చెయ్యడానికి అంగీకరించారు మాధవరావుగారు.

అనుకోకుండా ఒకాయన ద్వారా ఈ సంబంధం సంగతి తెలిసింది.



"తక్కువ కట్నానికి వాళ్ళు చేసుకోరు' అన్నారు మాధవరావుగారు కొడుక్కి హెచ్చరికగా.

"ఎక్కువ కట్నం అడిగితే ఇద్దాం" అన్నాడు మురళి

తీరా పెళ్ళి చూపులు అయి కట్నం పదహారు వేలని తెలిశాక కమలమ్మ మనసు పాడైపోయింది. 'చిన్న ఉద్యోగం చేసేవాడికి ఇం కట్నం ఏమిటి?' అంది.

రాధకి ఆ మాట నచ్చలేదు. 'అంతటి అం గాడికి ఆ మాత్రం కట్నం ఇవ్వకూడదా?' అ కుంది. అంత కట్నం మురళికి భారం అవుతుందని రాధకి అనిపించలేదు. 'ఎలా తీర్చుకుంటాడు?' అన్న ఆలోచనకూడా రాలేదు '( సంబంధం కుదిరితే బాగుండును' అనుకుంది.

(వాళ్ళు అడిగిన) మొత్తానికి సంబంధం ఖాయం చేసుకున్నామని తల్లి చెప్పగానే రాధ మన సంతోషంతో ఉరకలు వేసింది.

* * *

పెళ్ళి రేపనగా ఇల్లు హడావిడిగా ఉంది.

రాధ, లీల మురళి గదిలో కూర్చుని ఉన్నా లీలకి ఒకపక్క రాధ పెళ్ళి అవుతోందని సం షం రాధ అత్తవారింటికి వెళ్ళిపోతే తనకి కనపడదని బాధ.

లీల కళ్ళల్లో నీటిపొర కదలాడుతోంది.

'నువ్వు వెళ్ళిపోతున్నావంటే బాధగా ఉం' అంది

'నాకూ అలాగే ఉంది' అంది రాధ.

ఇద్దరూ కొంతసేపు మాట్లాడలేకపోయా. ప్రతిరోజూ ఒక్కసారయినా కలుసుకోకుండా ఉండలేనివాళ్ళు ఇప్పుడు విడిపోక తప్పద సత్యాన్ని మౌనంగా గుర్తిస్తున్నారు.

'నీ ఫొటో ఒకటి ఇవ్వవే' అంది లీల. రాధ ఆలోచించి 'ఫొటోకన్నా విలువైనది ఇస్తాను' అంది.

'ఏమిటి?'

'మా అన్నయ్య ఒకసారి నా ఫొటోపక్కన పెట్టుకుని నా బొమ్మ గీశాడు అచ్చం వాలాగా కుదిరింది. అప్పుడు నేను నవ్వుతున్నాను. ఆ నవ్వు సజీవంగా గీశాడు మా అన్నయ్య. అది ఇస్తాను నీకు' అంది అంటూనే లేచి వెళ్ళింది అది వెతికి ఇవ్వడానికి.

ఎక్కడ పెట్టాడో తెలియదు. పుస్తకాలన్నీ వెతికింది. ఒక పుస్తకాన్ని దులుపుతోంటే కింద పడ్డాయి ఆ బొమ్మ, ఒక కాగితం.

యధాలాపంగా ఆ కాగితాన్ని మడత విప్పి చూసింది. ఆరు నెలల క్రితం మురళికి శేఖర్ రాసిన ఉత్తరం.

లీలకి ఫొటో ఇచ్చి ఉత్తరం చదివింది.

డియర్ మురళీ,

నీకొక ముఖ్యమైన విషయం చెప్పాలని ఈ ఉత్తరం రాస్తున్నాను. నువ్వు మాత్రమే చదవాలి.

నేను కట్నం ఖచ్చితంగా అడిగి తీసుకున్నానని మీకు కొంతయినా బాధ ఉండి ఉండాలి. అసలు కట్నం తీసుకోవడం నా పాలసీకి విరుద్ధం. తీసుకోనని మా కాలేజీలో ప్రమాణం కూడా చేశాను. నా తల్లిదండ్రులదీ అదే పాలసీ.

అయితే మీ సంబంధం చూడటానికి వస్తున్నప్పుడు శ్రీకాంతరావుగారు మీ కుటుంబ పరిస్థితి చెప్పారు. ఇద్దరు ఆడపిల్లల పెళ్ళికి సరిపోయే కట్నం ఉందనికూడా చెప్పారు. మీ నాన్నగారి తత్వంకూడా చెప్పారు. రాధ పెళ్ళికి ఎదిగేటప్పటికి ఆ డబ్బు మిగిలి ఉండదని నాకు తెలుసు. నాదగ్గిరయితే క్షేమంగా ఉంటుందని అనుకున్నాను. అందుకే కట్నం తీసుకుని ఆ నెలలోనే బ్యాంకులో వేరుగా డిపాజిట్ చేశాను. అది మీ సొమ్మే. మీదే. నేను అందులో ఒక్క రూపాయిమీదకూడా హక్కు కోరటం లేదు.

అది రాధ పెళ్ళికి మాత్రమే వాడుతామని నీ నుంచి హామీ కోరుతున్నాను.

బాధ్యత తెలిసినవాడివి కాబట్టి నీకు ఈ ఉత్తరం రాస్తున్నాను. మీ అమ్మగారికి తెలిసినా మీ నాన్నగారికి తెలుస్తుంది. ఆయన ఖర్చు పెడితే నువ్వు కాదనలేవు. అన్ని ఖర్చులూ అవసరమైనవిగా కనిపించకూడదు.

పెద్దవారిపట్ల నిర్లక్ష్యంగా రాస్తున్నట్లు అనుకోవద్దు. మీ నాన్నగారంటే నాకు చాలా గౌరవం ఉంది. ఆయన సహృదయత నాకు ఎప్పటూ ఉన్నతంగానే కనిపిస్తుంది.

బ్యాంకులో ఉండి పెరుగుతూ వచ్చిన ఆ డబ్బు అంతా నీ ఎక్కవుంటులోకి నిన్ననే జమ చేశాను. రాధ టెన్త్‌క్లాసు చదువు అయి కాలేజీలో చేరింది కాబట్టి ఇకనుంచీ ఆమె పెళ్ళి ప్రయత్నాలు మీరు మొదలు పెడతారని ఆ డబ్బు మీ ఆధీనంలోకి మారుస్తున్నాను. ఇకమీదట దాని బాధ్యత నీకే వదులుతున్నాను.

ఇట్లు
శేఖర్

రాధ ఉత్తరం చదువుతూ అక్కడే నిలబడిపోయింది. కళ్ళలో కృతజ్ఞతతో నీళ్ళు తిరుగుతున్నాయి.

అప్పటిదాకా బొమ్మనే తదేకంగా, తన్మయంతో చూస్తున్న లీల రాధ దగ్గరకి వచ్చింది.

రాధ కళ్ళల్లో నీళ్ళుచూసి అప్రయత్నంగా, అలవాటుకొద్దీ 'బంగారం ఖరీదెంత?' అంది.

రాధ నెమ్మదిగా తలెత్తి 'మా బావ మనసంత' అంది. రాధ కంటిలోనుండి రెండు కన్నీటి చుక్కలు ముత్యాల్లా రాలాయి. రాధ ఉత్తరం ఇచ్చింది లీలకి. ఉత్తరం చదివింది లీల

* * *

లీల శేఖరానికి ఉత్తరం రాసింది రాధ పెళ్ళి అయ్యాక.

"శేఖర్‌గారికి,

మీలాంటివాళ్ళు కోటికొక్కరుంటారు. కొక్కరుంటే మా కన్నె మనసులలో మ వాన కురుస్తుంది" అని.

*

